www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
06 అక్టోబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష..

5



గిరిజనుల దాహార్తిని తీర్చడమే

## పివిఆర్ ట్రస్ట్ లక్ష్యం

మారుమూల తండాలలో గిరిజనుల దాహార్తిని తీర్చడానికి పివిఆర్ ట్రస్ట్ పని చేస్తుందని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

3



## అంజన్నను కొట్టేటోడే పుట్టలేదు

- షాద్ నగర్ గడ్డ అంజన్నదే "నో డౌట్"
- షాద్ నగర్ సభలో రాష్ట్ర మంత్రి కేటీఆర్
- తనపై తప్పుడు ప్రచారం చేయొద్దు అంటూ ఎమ్మెల్యే అంజయ్య మీడియాకు వినతి

4



## మాయగాళ్ళ మాయమాటలు నమ్మొద్దు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్
- ఏంఎ నగర్,స్థాలిన్ నగర్ లో గడప గడపకు రఘునాథ్ యాదవ్ ప్రచారం

5



# అబ్బుర పడేలా అద్భుత ప్రగతి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- ముత్తంగిలో రూ.3 కోట్ల 28 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు
- ఐనోలులో రూ.2 కోట్ల 55 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

**పటాన్ చెరు-విశాలభారతి :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అబ్బురపడేలా ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాల కాలంలో 65 ఏళ్లలో సాధించని అభివృద్ధిని చేసి చూపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ పరిపాలన వికేంద్రీకరణ చేస్తూ బంగారు తెలంగాణ రూపకల్పన సాకారం చేశామని తెలిపారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో మూడు కోట్ల 28 లక్షల రూపాయలు, ఐనోలు గ్రామంలో రెండు కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్య

..మిగతా | 2 | లో

## ముదిరాజ్ లకు టికెట్లు ఇవ్వని పార్టీలకు తడాఖా చూపిస్తాం



- జనాభా ప్రాతిపదికన ముదిరాజ్ లకు సీట్లు కేటాయించాలి
- లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేస్తాం.. సత్తా చూపుతాం
- రాజ్యాధికారం కోసం పోరాటానికి సిద్ధమవుతున్నాం
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరువిశాలభారతి:** రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు ముదిరాజ్ లకు జనాభా ప్రాతిపదికన సీటు కేటాయించాలని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వతంత్రంగా బరిలో దిగి తమ సత్తా చూపుతామని, టికెట్లు ఇవ్వని

..మిగతా | 2 | లో




## ప్రజా సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం

- శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసు శాఖకు అండగా ఉంటాం
- హోం మంత్రి మహమూద్ అలీ.
- మేడిపల్లిలో ఘనంగా రాచకొండ కమిషనరేట్ నూతన భవన సముదాయ నిర్మాణ శంకుస్థాపన.

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లిలోని రాచకొండ కమిషనర్ నూతన భవన నిర్మాణ సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హోం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత శాంతి భద్రతల విషయంలో ఎన్నో సందేహాలు ఉండేవని, ముఖ్యమంత్రి కెసిఆర్ గారి దార్శనికత వల్ల, వారు తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ దేశంలోనే విస్తీర్ణపరంగా అతిపెద్ద

..మిగతా | 3 | లో



## 'అభివృద్ధే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఉమర్ఖాన్గూడ వార్డు అభివృద్ధే తమ లక్ష్యమని కౌన్సిలర్ సిద్దాల జ్యోతి జంగయ్య, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్కుమార్ అన్నారు. ఉమర్ఖాన్గూడలో రూ.10లక్షలతో చేపట్టిన అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు జ్యోతి, శ్రీలత శంకుస్థాపన

..మిగతా | 2 | లో

# అబ్బుర పడేలా అద్భుత ప్రగతి





- ముత్తంగిలో రూ.3 కోట్ల 28 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు
- ఐనోలులో రూ.2 కోట్ల 55 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అబ్బురపడేలా ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాల కాలంలో 65 ఏళ్లలో సాధించని అభివృద్ధిని చేసి చూపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ పరిపాలన వికేంద్రీకరణ చేస్తూ బంగారు తెలంగాణ రూపకల్పన సాకారం చేశామని తెలిపారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలో మూడు కోట్ల 28 లక్షల రూపాయలు, ఐనోలు గ్రామంలో రెండు కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని సాయి తేజ కాలనీలో జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామసభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. 65 ఏళ్ల పాటు తెలంగాణను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కాంగ్రెస్ పార్టీ నేడు అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తూ ప్రజల వద్దకు ఓట్లు అడిగేందుకు వస్తోందని, ప్రజలు తమ ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో మతసామరస్యాన్ని తుంగలో తొక్కుతూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి పార్టీకి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఉపేందర్, పద్మ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'అభివృద్ధే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఉమర్ఖాన్‌గూడ వార్డు అభివృద్ధే తమ లక్ష్యమని కౌన్సిలర్ సిద్దాల జ్యోతి జంగయ్య, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్ అన్నారు. ఉమర్ఖాన్‌గూడలో రూ.10లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు జ్యోతి, శ్రీలత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా అన్ని కాలనీలను కూడా అభివృద్ధి చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో సమస్యలు లేని వార్డుగా కాలనీలుగా తీర్చిదిద్దుతామన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాల బలదేవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కందాల బిందు రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గజ్జల ప్రమీల కృష్ణారెడ్డి, పువ్వాడ శ్రీనివాస్ గుప్తా, నల్ల ధర్మారెడ్డి, నల్ల మల్లారెడ్డి, సామల వెంకట రెడ్డి, సానం విమలాకర్ గౌడ్, ఓనమాల లక్ష్మారెడ్డి, సానం భాస్కర్ గౌడ్, నల్ల బలవంత రెడ్డి, గజ్జల వెంకట రెడ్డి, తిరుపతి రెడ్డి, గజ్జల పెంటారెడ్డి, దాన్ రెడ్డి, చికెన్ రాజు, బిక్కు మల్ల వెంకటేష్‌గుప్తా, జోహార్ గుప్తా, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- నేటి నుండి ఓయూలో ఆమరణ నిరాహార దీక్ష..
- డా.శ్రీధర్ కుమార్,డా.రామేశ్వర్



**సికింద్రాబాద్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి రేపు ఆమరణ నిరాహార దీక్షకు చేపట్టనున్నట్లు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ పేర్కొన్నారు. గురువారం ఓయూలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత 155 రోజుల నుంచి కూడా రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలో వివిధ రకాల ఆందోళన పోరాటాలు చేస్తున్న గాని ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో నేడు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు అయిన వెల్లడించారు.తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ.నేడు ఆమరణ నిరాహార దీక్షలో డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మరియు డాక్టర్ ఎం రామేశ్వరరావు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల దగ్గర కూర్చోవడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు 1445 మందిని రెగ్యులర్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కోచైర్మన్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు, కన్వీనర్ రాజేష్ ఖన్నా, డాక్టర్ వి. వెంకటేష్ పాల్గొన్నారు.







# ముదిరాజ్ లకు టికెట్లు ఇవ్వని పార్టీలకు తడాకా చూపిస్తాం

- జనాభా ప్రాతిపదికన ముదిరాజ్ లకు సీట్లు కేటాయించాలి
- లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేస్తాం.. సత్తా చూపుతాం
- రాజ్యాధికారం కోసం పోరాటానికి సిద్ధమవుతున్నాం
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరువిశాలభారతి:** రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు ముదిరాజ్ లకు జనాభా ప్రాతిపదికన సీటు కేటాయించాలని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వతంత్రంగా బరిలో దిగి తమ సత్తా చూపుతామని, టికెట్లు ఇవ్వని పార్టీలకు తడాకా చూపిస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో గురువారం జరిగిన తెలంగాణ పోరాటయోధుడు పండగ సాయన్న విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, సంగారెడ్డి నియోజకవర్గ బీజేపి నాయకులు పులిమామిడి రాజు, కాసాని వీరేష్, లల్లు ముదిరాజ్, బిత్తిరి సత్తి, దగడ్ సాయితో కలిసి హాజరైన నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజ్‌లు అంతా ఒకేతాటిపైకి వచ్చి తమ హక్కులకోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముదిరాజ్‌లు రాజ్యాధికారం కోసం ఏకమై పోరాటానికి సిద్ధం అవుతున్నారని చెప్పారు. జనాభా ప్రాతిపదికన ముదిరాజ్‌లకు



# శిల్పారామంలో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స

**శేరిలింగంపల్లి విశాల భారతి :** మాదాపూర్ లోని శిల్పారామం లో గుజరాత్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్సవ్ లో చేనేత హస్తకళా ఉత్పత్తులను మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి కొనుగోలు చేస్తున్నారు.చేనేత చీరలు,డ్రెస్ మెటీరియల్స్,చెప్పులు,చెక్క బొమ్మలు,పప్పెట్ బొమ్మలు, రెడీమేడ్ కుచ్ వర్క్ బ్లౌజ్ లు , బేడీషీట్స్,పూసలు అద్దాలు జ్యువలరీ మరెన్నో ఆకట్టుకుంటున్నవి.గురువారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జంట యోగిని కార్నేర్కర్ శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో అలరించింది.గణేష్ వందన, రామ శ్లోక, కృష్ణ రాస్, క్రిష్ వందన,తరణ,రాధా కృష్ణ హోరి,కృష్ణ భజన,గర్భ నృత్యం మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

# మెస్ కార్డ్స జారీ చేసిన చీఫ్ వార్డెన్

**సికింద్రాబాద్, విశాల భారతి :** రెండవ సంవత్సరం పీజీ విద్యార్థిని విద్యార్థులకు గురువారం తన కార్యాలయంలో మెస్ కార్డ్స జారీ పక్రియ ఓయూ చీఫ్ వార్డెన్ డా.కోరెముల శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులు మెస్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మెస్ లాలో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.





# అంజన్నను కొట్టేటోడే పుట్టలేదు

- **షాద్ నగర్ గడ్డ అంజన్నదే "నో డౌట్"**
- **షాద్ నగర్ సభలో రాష్ట్ర మంత్రి కేటీఆర్**
- **తనపై తప్పుడు ప్రచారం చేయొద్దు అంటూ ఎమ్మెల్యే అంజయ్య మీడియాకు వినతి**

**షాద్ నగర్,విశాలభారతి:** మా ఎమ్మెల్యే అంజన్నను కొట్టేటోడే లేడు. షాద్ నగర్ గడ్డ ఆయన తప్ప మరెవరిది కాదు నో డౌట్.. సోషల్ మీడియాలో మాత్రం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే అంజన్నను కొట్టినట్టు వీడియోలు వైరల్ అవుతున్నాయని దానిపై మా ఎమ్మెల్యే అంజన్ననే మీకు సమాధానం చెబుతారంటూ షాద్ నగర్ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే అంజన్న చేతికి మైకు ఇచ్చారు. ఈ సన్నివేశం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కేటీఆర్ పర్యటన సందర్భంగా బహిరంగ సభలో చోటుచేసుకుంది. అసలు ఏం జరిగిందో మంత్రి కొట్టినట్టు వచ్చిన వైరల్ వీడియో గురించి చెప్పండి అంటూ ఎమ్మెల్యే అంజన్నను మంత్రి కేటీఆర్ కోరారు. మైకు అందుకున్న అంజన్న దీనిపై సమాధానం చెబుతూ ఎన్నో కోట్ల అభివృద్ధి చేశావు అటు చూడు.. అంటూ నాకు చూపే క్రమంలో మంత్రి దయాకర్ రావు చెయ్యి నా తలకు తగిలింది.. అంతే మీడియాలో ఏమైందో తెలియదు కానీ నన్ను కొట్టినట్టు ఆ వీడియోలు చేశారు. దయచేసి ఇలా చేయొద్దు మంత్రి ఎర్రబెల్లిని, మా అభిమానులను బాధ పెట్టొద్దు అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మీడియాకు విన్నవించారు. అసలు ఏం జరిగిందంటే ఇటీవలే షాద్ నగర్ పర్యటనకు వచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిసి రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. సంగెం గ్రామంలో రోడ్డు ప్రారంభోత్సవంలో మంత్రి పక్కన నిలబడ్డ అంజయ్యను కొట్టినట్టుగా వీడియో వైరల్ అయింది. అసలు వీడియోలో కొట్టినట్టు ఎలా చేశారో? నాకు తెలియదంటూ ఎమ్మెల్యే అంజయ్య సభలో వాపోయారు. ఇలాంటివి మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే చెప్పగా మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మా అంజన్నను కొట్టేటోడే లేడు అన్నారు. షాద్ నగర్ గడ్డ ఆయనదే అంటూ నవ్వుతూ అభయమిచ్చారు.



# పిల్లర్స్‌కు ఉన్నటువంటి ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి

- **బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఒక న్యాయం**
- **ఇతర పార్టీ నాయకులకు ఒక న్యాయమా?**
- **కమిషనర్ కు పిర్యాదు చేసిన - మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

**మేడిపల్లి,విశాలభారతి:** ఉప్పల్ నుండి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటర్ కారిడార్ పిల్లర్లకు (BRS) పార్టీ నాయకుల ఫ్లెక్సీలు మాత్రమే కనపడుతున్నాయి... ఇతర పార్టీ నాయకుల ఫ్లెక్సీలు వేసిన వెంటనే చించి వేయడం జరుగుతుంది. BRS పార్టీ నాయకులు కు ఒక న్యాయం ఇతర పార్టీలకు ఒక న్యాయమా..? ఈ యొక్క ఫ్లెక్సీలకు BRS పార్టీ నాయకులు అద్దె చెల్లిస్తున్నారా...? అద్దె చెల్లిస్తే ఆ యొక్క రసీదు మనకు ఇవ్వాలని కోరుతూ...దీనిపై కమిషనర్ వెంటనే స్పందించాలని కోరుతూ.. పిల్లర్లకు ఉన్నటువంటి ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ... కమిషనర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు MD మాజహర్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ముదిగొండ రమేష్,రంజిత్ రెడ్డి,సీనియర్ నాయకులు, జంగా చారి, జోగు సోమన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్ర నాయక్, నందిత గౌడ్,జలగం శరత్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం

- **శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసు శాఖకు అండగా ఉంటాం**
- **హోం మంత్రి మహమూద్ అలీ.**
- **మేడిపల్లిలో ఘనంగా రాచకొండ కమిషనరేట్ నూతన భవన సముదాయ నిర్మాణ శంకుస్థాపన.**




**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లిలోని రాచకొండ కమిషనర్ నూతన భవన నిర్మాణ సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హోం మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత శాంతి భద్రతల విషయంలో ఎన్నో సందేహాలు ఉండేవని, ముఖ్యమంత్రి కెసిఆర్ గారి దార్శనికత వల్ల, వారు తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ దేశంలోనే విస్తీర్ణపరంగా అతిపెద్ద కమిషనరేట్ అని, నగర పరిధినే కాక ఇతర సమీప జిల్లాలను కూడా కలుపుకొని పనిచేస్తూ జంట నగరాల శాంతిభద్రతల పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసు శాఖకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అధిక బడ్జెట్ కేటాయించడం నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం వంటి చేతులు ద్వారా శాంతిభద్రతల వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. ఈరోజు సీసీటీవీలో కెమెరాల సంఖ్యలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని పోలీస్ పెట్రోలింగ్ కోసం ఇన్నోవా వాహనాలను ఇచ్చిన ప్రథమ రాష్ట్రం తెలంగాణ అని హోమ్ మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న పోలీస్ శాఖకు అన్నివేళలా ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అవసరమైన అన్ని రకాల తోడ్పాటును అందిస్తామని హోమంత్రి పేర్కొన్నారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి.. మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ యొక్క నూతన భవన సముదాయ నిర్మాణాన్ని తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేడిపల్లిలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాచకొండ పరిధిలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, నగరం విస్తరిస్తోందని తద్వారా నేరాలు కూడా పెరిగే అవకాశం ఉందని కానీ రాచకొండ పోలీసుల సమర్థవంతమైన పనితీరు, కృషి వల్ల నేరాలు జరగకుండా ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహన్ ఐపీఎస్ మాట్లాడుతూ... విస్తీర్ణపరంగా రాచకొండ కమిషనరేట్ దేశంలోనే అతి పెద్దదని, నగరంలోని కొన్ని ప్రాంతాలతో పాటు పక్కనే ఉన్న జిల్లాలోని ప్రాంతాలను కూడా కలుపుకొని రాచకొండ కమిషనరేట్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించడానికి తోడ్పడేలా కేటాయించిన స్థలంలో సువిశాల ప్రాంగణంలో నూతన కమిషనరేట్ భవన సముదాయ నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న వివిధ రకాల పోలీసు విభాగాల అధికారులు మరియు సిబ్బందికి సంబంధించిన భవనాలు అన్ని ఈ ప్రాంగణంలో ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి నేరశాతం తగ్గించడానికి మహిళల పట్ల నేరాలను హింసను తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి నగరంలోకి వస్తున్న అక్రమ మాదకద్రవ్యాల ముఠాలను పట్టుకొని ఎన్నో కేసులు నమోదు చేశామని తెలిపారు. మానవ అక్రమ రవాణా అరికట్టడానికి ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి అటువంటి ముఠాల మీద ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం శాంతి భద్రత పరిరక్షణ కోసం రాచకొండ కమిషనర్ ఎల్లవేళలా పాటుపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్ అభిషేక్ మహంతి ఐపిఎస్, డీసీపీ మల్కాజ్గిరి జానకి ఐపిఎస్, ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ, డీసీపీ సైబర్ క్రైం అనురాధ, ఐపీఎస్ SOT 1 డిసిపి గిరిధర్ ఐపీఎస్, SOT డీసీపీ మురళీధర్, రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీబాలా, అడిషనల్ డీసీపీలూ, జవహర్ నగర్ మేయర్ కావ్య , పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి, పిర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





# గిరిజనుల దాహార్తిని తీర్చడమే పివిఆర్ ట్రస్ట్ లక్ష్యం

**షాద్ నగర్,విశాలభారతి:**

మారుమూల తండాలలో గిరిజనుల దాహార్తిని తీర్చడానికి పివిఆర్ ట్రస్ట్ పని చేస్తుందని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం కేశంపేట మండలపరిధిలోని పోల్కమ్మ గుట్ట తాండ, శ్యామ్ రావు తాండలలో వాటర్ ప్లాంట్ నిర్మాణంకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గిరిజన తాండాలలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ల నిర్మాణానికి పివిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని అన్నారు. గిరిజనులు మద్యానికి దూరంగా ఉంటూ మంచి ఆదర్శమైన గ్రామంగా తీర్చుదిద్దుకోవాలని సూచించారు.ట్రస్టు ఆధ్వర్యంలో నియోజవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని సంతా పూర్ లో శ్రీకాంత్ అనే యువకుడు మృతి చెందడం వల్ల వారి కుటుంబానికి 5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

తొమ్మిరేకుల గ్రామంలో ప్రమాదం లో గాయపడిన చాకలి శ్రీశైలంకు చికిత్స నిమిత్తం 5వేల రూపాయల అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబసభ్యులకు 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.పోమాల్ పల్లి గ్రామానికి చెందిన గుగ్గిల కృష్ణయ్య మృతి చెందడంతో వారి భార్య అంజమ్మకు 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఈయొక్క కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పసుల నర్సింహాయాదవ్, సంతాపూర్ సర్పంచ్ అంజయ్య, సీనియర్ నాయకులు మోహన్ సింగ్, మాణిక్యం,మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, నరసింహ, నాగుల శ్రీకాంత్, సాయి నాగరాజు, మంచేందర్, కేశవులు, నరేందర్, భరత్ , రాము, శ్రీకాంత్, మల్లేష్, శరత్ యాదవ్, తిరుపతి, శివ చారి, అనిల్, సాయన్న, గెల్వరెడ్డి, పాండు, శ్రీనివాస్, పెంటయ్య, దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, రాజునాయక్, అశోక్, యాదయ్య, గోపాల్, భీరస్వామీ, సతీష్, విజయ్, రాజేష్, శ్రీకాంత్, వినోద్, నరేష్, చాడ్లి, సక్రియ, గోరి, దేవులి, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
శుక్రవారం,
06 అక్టోబర్ 2023
హైదరాబాద్

# మాయగాళ్ల మాయమాటలు నమ్మొద్దు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్
- ఏంఎ నగర్,స్థాలిన్ నగర్ లో గడప గడపకు రఘునాథ్ యాదవ్ ప్రచారం



**శేరిలింగంపల్లి విశాల భారతి :** ఎన్నికల వచ్చాయని నియోజకవర్గంల్లోకి బీజేపీ, బీఆర్ఎస్ మాయగాళ్లు వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తారని వారితో జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. గురువారం గడపగడపకు రఘున్న కార్యక్రమం పాదయాత్రలో భాగంగా మియాపూర్ డివిజన్ ఏంఎ నగర్,స్టాలీన్ నగర్ కాలనీ లల్లో పర్యటించారు.ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ గడపగడపకు ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను వివరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ళు, రైతులకు రుణమాఫీ ఇవ్వలేకపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, పేదలకు ఇళ్లు,పింఛన్లు అందజేసిందన్నారు.కాళేశ్వరం పేరుమీద ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్లు అప్పులు చేసి దోపిడీ చేస్తున్నారన్నారు. దోపిడీకి గురైన ప్రజాధనాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తిరిగి ప్రజకు పంచుతామన్నారు.రాష్ట్రం దోపిడీకి గురికాకుండా ఉండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో మనమే గెలుస్తామన్నారు.ఈ గెలుపే రాష్ట్ర వ్యాప్తంగా జరగాలన్నారు.సీఎం కెసిఆర్ ఇప్పటికే 5 లక్షల కోట్ల అప్పు చేశారని,రాష్ట్ర వనరులు ఎటుపోతున్నాయో తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను ప్రతి డివిజన్,కాలనీ,బస్తీ లల్లో విస్తృతంగా ప్రతి ఓటరు వద్దకు తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రతి క్రీడా ప్రాంగణానికి కేసిఆర్ స్పోర్ట్స్ కిట్స్

- గ్రామీణ స్థాయిలో క్రీడా రంగానికి సంపూర్ణ సహకారం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఈ
సం



**పటాన్ చెరువిశాలభారతి :** గ్రామీణ స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని, ఇందుకు అనుగుణంగా క్రీడాకారుల కోసం 38వేల రూపాయలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని 122 తెలంగాణ క్రీడా రంగనాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. దర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాల ద్వారా విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించడం ద్వారా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ మాల జనసేన

- రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గాలి బాబురావు
- నియామక పత్రం అందజేసిన గోలి ప్రభాకర్




**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ మాల జనసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణానికి చెందిన గాలి బాబురావు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ మాల జనసేన రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని గురువారం హైదరాబాద్ లోని సంఘం కార్యాలయంలో గాలి బాబురావు గోలి ప్రభాకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితుల సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని, సంఘ నియమ నిబంధనలు పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందచేసేలా కృషి చేయాలని సూచించారు. గాలి బాబురావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత అప్పచెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్, రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ సింధు

**బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ సింధు**

**పటాన్ చెరువిశాలభారతి :** భారతి నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో గురువారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఆడపడుచులకు చీరలను కానుకగా అందిస్తుందని తెలిపారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని చెప్పారు. మహిళల ఆత్మగౌరవం కోసమే ముఖ్యమంత్రి కెసిఆర్ బతుకమ్మ చీరలను అందజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధ్యానత ఇస్తుందని కార్పొరేటర్ సింధు అన్నారు. ఈ కార్యక్రమనికి డిప్యూటీ కమిషనర్ సురేష్, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే ఓటర్లు జాబితా..




**ముషీరాబాద్ బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి..**

**ముషీరాబాద్,విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిందని ముషీరాబాద్ బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్లు జాబితాను సవరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి నాయకులతో కలిసి డి ఎస్ రెడ్డి ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పినట్టు నడుచుకుంటున్నారని ఆరోపించారు. నకిలీ ఓటర్లను తొలగించాల్సింది పోయి అసలు ఓట్లను తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టిస్తున్న రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ స్పందించి న్యాయమైన ఓటరు జాబితాతోనే ఎన్నికల నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ, ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్, గౌరీ శంకర్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎంబీసీ చైర్మన్ పదవి ఎంబీసీ కులాలకే ఇవ్వాలి

**ఎమ్మెస్ నరహరి..**



**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర సంచార ఎంబీసీ 36 కులాలకు చెందిన వారికే రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో ఆయన మాట్లాడారు. 75 సంవత్సరాలుగా సంచార జాతులు అత్యంత వెనకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశం రాష్ట్రంలో సంచార జాతులు స్థితిగతులు మారలేదని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మా జాతులపై పూర్తి అవగాహనతో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంచార జాతులలో ఉన్న 36 కులాలను ఒక్కే గొడుగు కిందికి తెచ్చి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంచార జాతులకు సముచితమైన స్థానం కల్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సంచార జాతులకు అందుతుండడం సంతోషకరమన్నారు. అయితే జాతుల స్థితిగతులు సామాజిక కోణం అంకితభావంతో 36 కులాల జాతుల పట్ల పనిచేస్తున్న వారికే ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరారు. ఈ కులాలకు సంబంధం లేకుండా ఇతరులకు ఇస్తే మళ్లీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి ఈ కులాలకు చెందిన వ్యక్తికే చైర్మన్ పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
శుక్రవారం,
06 అక్టోబర్ 2023
హైదరాబాద్



# ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్**

**సికింద్రాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో గిరిజనుల డిమాండ్స్ పై అఖిలపక్షాల మద్దతుపై గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఈ నెల 8న, ఉస్మానియా యూనివర్సిటీ PGRRCDE ఆడిటోరియంలో ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు. ఓయూ మరియు రాష్ట్ర కమిటీ నాయకులతో కలసి గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట కార్యక్రమ పోస్టర్స్ ను విడుదల చేశారు. శరత్ నాయక్ మాట్లాడుతూ. ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, తూటా,గిరిజన మేధావులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు పరిశోధక విద్యార్థులు, గిరిజన జాతి శ్రేయోభిలాషులు మరియు గిరిజన శక్తి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు 33 జిల్లాల నుండి తరలివస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా గిరిజన బిడ్డలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, కోఆర్డినేటర్ మోహన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు రామారావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ, హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ చిరంజీవి నాయక్, ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష..

- **డబల్ బెడ్రూమ్స్ ఇండ్లు స్థానికులకే 50% కేటాయించాలి.**
- **మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలను భూకబ్జాదారుల నుంచి కాపాడండి.**
- **సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్.**



**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించి వెంటనే చర్యలు తీసుకోవాలని నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మేడిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ & లక్ష్మి ఇరువురు మరియు మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి అని, ప్రభుత్వ భూములను పరిరక్షించి, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ పీర్జాదిగూడ జంట కార్పొరేషన్లలో నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. వారు ప్రభుత్వం అందించే డబల్ బెడ్రూంలో కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. కానీ అర్హులైన వారికి ఇవ్వకుండా హైదరాబాద్ పట్టణంలో నివసిస్తున్న వారికి కేటాయించారు. దీంతో సానిక్లకు అన్యాయం జరిగింది. కావున వెంటనే అర్హులైన వారికి స్థానికులకు కేటాయించాలి. జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని స్థలాలను పరిరక్షించాలని సిపిఐ పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు కార్యదర్శి & అధ్యక్షులు కే మహా లక్ష్మి, భూతం ఐలయ్య ,రైతు సంఘం నాయకులు ఉప్పుల కొమరయ్య, , సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, జి నాగరాజు, దండు మదర్, మాచర్ల కనకయ్య, సోమరాజు, సైదమ్మ, సత్యనారాయణ, సత్తమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **అమీన్పూర్ లో రూ. 2 కోట్ల 46 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 40 ఆరు లక్షల రూపాయల అంచనాభయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బుధవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నేటి వరకు 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. గతంలో పంచాయతీగా ఉన్న సమయంలో ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని, నేడు మున్సిపల్ పరిధిలో మూడు భారీ రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, అయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల సంక్షేమానికి పెద్ద పీట

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన**
- **త్వరలో గౌడ కులస్తుల కోసం 500 గజాల స్థలం**



**పటాన్ చెరువిశాలభారతి :** గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలో బహుజనుల యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. గురువారం పట్టణంలోని సాకి చెరువు కట్టపైన పటాన్ చెరు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. అతి త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వేలాదిమంది ప్రజల సమక్షంలో ఆవిష్కరిస్తామని తెలిపారు. వైన్ షాపుల నిర్వహణలో 15 శాతం రిజర్వేషన్లు కల్పించి గౌడ వర్గాలకు వ్యాపార అవకాశం కల్పినంచిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని స్పష్టం చేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో గౌడ కులస్తుల కోసం అతి త్వరలో 500 గజాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు ప్రకటించారు. పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు, పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, ధన్ రాజ్ గౌడ్, ప్రతాప్ కృష్ణ గౌడ్, టింకు గౌడ్, వేణు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య గౌడ్, సుధాకర్ గౌడ్, విజయకుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం కేసిఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బాల్కొండ, విశాల భారతి:** అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించినందుకు గాను వారు సీఎం కేసిఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేసిన సమ్మెకు ఫలితం దక్కిందని అన్నారు. తమ సమస్యలను నెరవేర్చినందుకు సీఎం కేసిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకులు దేవగంగు, ప్రమీల,గంగాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

